నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 21 అక్టోబర్ 2024 | పేజీలు 8





## అభివృద్ధికి కేరాఫ్ చంద్రబాబు పాలన



- పల్లె పండుగ ద్వారా అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి..
- క్రోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

వివరాలు 2లో

## గ్రామాల ప్రగతికై పల్లె పండగ



- పంచాయతీ వ్యవస్థకు పున:వైభవం తీసుకొస్తా
- ఎమ్మెల్యే కాకర్ల సురేష్









# నేటి నుంచి పోలీస్ అమరవీరుల వారోత్సవాలు


## విజయవంతం చేయండి : ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పోలీసు అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చెప్పారు. ఈ నెల 21 నుండి 31వ తేదీ వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 21న పోలీసు అమరవీరుల స్మృతి దినం-2024 సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ఉంటుందని ఎస్పీ తెలిపారు. అలాగే -మిగతా 2లో

# 60 టీఎంసీలకు చేరిన నీటిని మట్టం

## జలాశయానికి కొనసాగుతున్న వరద



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో నీటిమట్టం 60 టీఎంసీలకు చేరింది. గడిచిన తుఫాను ప్రభావంతో గడిచిన 10 రోజుల్లో 10 టీఎంసీల నీటి నిల్వ పెరిగింది. రోజుకు సగటున 20 వేల క్యూసెక్కుల వరద నీరు ఎగువ ప్రాంతాల నుండి సోమశిల ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద నీటి నియంత్రణ చర్యలకు ఉపక్రమించారు. తెలుగు గంగ కెనాల్ ద్వారా కండలేరు రిజర్వాయర్‌కు నీటి తరలింపు చేపడుతున్నారు. గత 2020, 21 సంవత్సరంలో జలాశయంలో నీటి నిల్వ ఇదేస్థాయిలో ఉండగా తీవ్ర వర్షాలు నేపథ్యంలో ఉప్పెన లాంటి వరదలు కొనసాగాయి. భయానక చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద నీటి చేరిక, పంపిణీ విషయంలో అధికారులు ఆచి తూచి చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం అనునిత్యం వరద నీటి చేరికపై మానిటరింగ్ చేస్తున్నారు.


## సూపర్ సిక్స్ హామీలను

# తప్పకుండా అమలు చేస్తాం

## మంత్రి ఆనం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తమ క్యాంపు కార్యాలయంలో చేజర్ల మండల తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రసంగించారు. ఆడపడుచులకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నెరవేర్చేందుకు సీఎం శ్రీకారం చుడుతున్నారని మంత్రి ఆనం తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. చేజర్ల మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలకు ఆనం దిశా నిర్దేశం చేశారు.




తెలుగుదేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని, టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మే 27 నాటికి ఆత్మకూరులో శాశ్వతంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు -మిగతా 2లో

# గ్రామాల ప్రగతికై 'పల్లె పండగ'

**పంచాయతీ వ్యవస్థకు పున:వైభవం తీసుకొస్తా.. ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటా !**
**'పల్లెపండుగ'లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో కలసి ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దుత్తలూరు మండలంలోని దుత్తలూరు, నర్రవాడ, కొత్తపేట పంచాయతీలలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుత్తలూరు, నర్రవాడ, కొత్తపేట గ్రామాలలోని అంతర్గత సీసీ రోడ్లకు శిలాఫలకాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించి సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభ ద్వారా తెలుసుకున్న గ్రామ సమస్యల పరిష్కారానికి పంచాయతీ అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 22 కోట్ల 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తే సహించేది లేదని తెలిపారు. కలిసికట్టుగా ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఆర్థికంగా దారుణమైన స్థితిలో నిలబెట్టిందని ఎమ్మెల్యే అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే నేరవేర్చడం జరుగుతుందని, నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కును చంద్రబాబు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని, నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, ప్రతి ఒక్క ఆడపడుచుకు అండగా ఉంటానని, అధికారులకు అందిన ప్రతి సమస్యను సత్వర పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈనెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం పొందాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ రత్నం, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాంతంలో బీజేపీ కార్యాలయం అవసరం

**నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్**

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రతి మండలంలో ఒక బీజేపీ కార్యాలయం ఏర్పాటు మంచిదని నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ అన్నారు. ఆదివారం కొత్తూరు రామకోటయ్య నగర్‌లో ప్రారంభమైన బీజేపీ కార్యాలయ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్తాన్ లాంటి దేశాలు ఓవైపు కవ్విస్తున్నాయని, అలాంటి దేశాలకు బుద్ది చెప్పే శక్తి ఒక బీజేపీకే ఉందన్నారు. ఈ ప్రాంతంలో కూడా ఈ మధ్య ఒక గుడిపై దాడి, సుజాతరావు కలెక్టర్‌గా ఉన్నపుడు మనకు ఇచ్చిన స్థలంలో అక్రమ నిర్మాణం చేయడం లాంటివి జరుగుతున్నాయన్నారు. స్థానిక సమస్యల సమిష్టి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో యరబోలు రాజేష్,



మండల అధ్యక్షుడు వీరస్వామి, కరణం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

*(మొదటి పేజీ తరువాయి)*

22 నుండి 31 వరకు పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే చిత్రాల ప్రదర్శనలతో పాటు సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తుల అణిచివేత, పోలీసుల త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు ధైర్యసాహసాల చిత్రాలను జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో, స్థానిక కేబుల్ టీవీలలో ప్రదర్శింపనున్నామన్నారు. 26, 27వ తేదీల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్‌లు నిర్వహించనున్నారు. పోలీసులు నిత్యం వినియోగించే సాధనాలు, పరికరాలను ప్రదర్శించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన చేయనున్నారు. పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహణ గురించి తెలియజేయనున్నారు. పోలీసుల దర్యాప్తుల్లో కీలక భూమిక పోషించే బీడీ టీం, డాగ్స్ బృందం విన్యాసాలు ప్రదర్శించనున్నారు. 27 వరకు జిల్లా వ్యాప్తంగా చర్చావేదికలు, వక్తృత్వపు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 28న వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా తమ పరిధుల్లో మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవను చాటనున్నారు. ఈనెల 31న సమైక్యతా పరుగు కార్యక్రమం ఉంటుందన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా అమలు చేస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

కృషి చేస్తామని మంత్రి ఆనం వెల్లడించారు. రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీ కార్యాలయం తరహాలో అత్యాధునిక వసతులతో ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రతిఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని మంత్రి ఆనం కోరారు. రైతుల సంక్షేమ లక్ష్యంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున మైనర్ ఇరిగేషన్ పనులను చేపట్టనున్నామని, ప్రతి మండలంలో ఒకటిన్నర కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని, నాయకులం దరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని మంత్రి ఆనం కోరారు. దేవాదాయ శాఖ మంత్రిగా భగవంతునికి సేవ చేసుకునే అదృష్టం రావడం చాలా సంతోషమన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో రూ.50 వేలలోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో మరమ్మత్తు పనులకు రూ.5 లక్షల వరకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. తన పరిధిలో ఉన్న ప్రతి ఒక్క అవకాశాన్ని ఆత్మకూరును అభివృద్ధి చేసేందుకు వినియోగించాలన్నదే ప్రధాన సంకల్పంగా పని చేస్తున్నానన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. కార్యక్రమంలో చేజర్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ చంద్రబాబు పాలన



- ఐదేళ్ల పాటు కనీస వసతులకు నోచుకోని పల్లెలకు మహర్దశ
- పల్లె పండుగ ద్వారా అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి..
- గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు
- పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- కోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదలతో ఆంధ్రప్రదేశ్‌లో పల్లెటూళ్ళు ప్రగతి పథంలో దూసుకు దూసుకుపోతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం మిక్కిలింపేట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు టీడీపీ కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. మిక్కిలింపేట గ్రామ హరిజనవాడలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డును ఆమె ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. గతంలో వీధి లైట్లకు కూడా బిల్లులు చెల్లించలేని గ్రామ పంచాయతీలలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామంటే, అది చంద్రబాబు నాయుడు సమర్ధతకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర ప్రణాళిక రూపొందించారన్నారు. రెండో దశ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా మిక్కిలింపేట గ్రామంలో డ్రైనేజ్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుంతలు పడ్డ మిక్కిలింపేట లింక్ రోడ్డును పునర్ నిర్మించే వరకు ప్యాచ్ వర్కులు చేసి రాక పోకలకు ఇబ్బంది లేకుండా చేస్తానన్నారు. ఏడాదికి ముందు ఉత్తమ పంచాయతీగా ఎంపికైన మిక్కిలింపేటకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందించే రూ.కోటిని కూడా గ్రామాభివృద్ధికి వినియోగించకుండా పక్కదారి పట్టించడం దారుణమన్నారు.

కొడవలూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల అభివృద్ధి కోసం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా 82 లక్షల రూపాయలు మంజూరై ఉన్నాయని, ఆ నిధులతో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అత్యవసర అభివృద్ధి పనులకు చేస్తున్నామన్నారు. అధికారం చేపట్టిన నాలుగు నెలలోనే ఓవైపు సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే, మరోవైపు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆమె అభినందించారు. ఈ నెల 26వ తేది జరగనున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని బలోపేతం చేయవలసిందిగా స్థానిక నాయకులను కోరారు. కార్యక్రమంలో కొడవలూరు మండల తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివన్ శేఖర్ రెడ్డి, కొడవలూరు టీడీపీ మండల అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి, మండల టీడీపీ ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరిరెడ్డి, స్థానిక సర్పంచ్ కోడూరు బుజ్జిరెడ్డి, మందపాటి ప్రవీణ్ రెడ్డి, కోడూరు సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం ఆత్మకూరు డివిజన్ మీటింగ్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పేరారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. పై మీటింగ్లో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా 117 జీఓ రద్దు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్వహణలో గ్రాంట్లు విషయంలో ఎదుర్కొన్నటు వంటి ఇబ్బందులు పదో తరగతి పరీక్షల విషయంలో తెలుగు మీడియంలో పరీక్ష నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రులు లేవనెత్తుతున్న విషయాలు, అపార్ ఐడి క్రియేషన్‌లో ఎదుర్కొంటున్న, ఆన్ గోయింగ్ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎంవీ చలపతి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి చలపతి, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.బుజ్జయ్య, ఓ.వెంకటేశ్వరరావు, సాయి ప్రసాద్, దాదాపు 50 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా జనసేన పార్టీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందిన దాసరి అగ్రహారం గ్రామానికి చెందిన పూల దత్తాత్రేయ కుటుంబాన్ని జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు భోగినేని కాశీ రావు ఆదివారం పరామర్శించారు. మృతుని భార్య సుమతికి తన వంతు సాయంగా పదివేల నగదు అందజేశారు. మృతునికి భార్య, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. పరామర్శకు వచ్చిన నాయకులు పరిస్థితి చూసి చలించి పోయారు. సీఎం సహాయనిధి వచ్చేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని భోగినేని కాశీరావు హామీఇచ్చారు. అనంతరం జమ్మలపాలెంలో జనసేనపార్టీ నాయకులతో కలసి పర్యటించారు. జమ్మలపాలెం గ్రామ ప్రజలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, హేమంత్ జలదంకి మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అరవింద్, నాయకులు తెలుపుల రమేష్, రామ్మూర్తి, కృష్ణారావు, శెట్టిపల్లి మధు, కొల్లు అన్వేష్ పాల్గొన్నారు.

# ముగిసిన షుగర్ వ్యాధి యోగా చిక్సిత శిబిరం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రామ్ మందిరం మీదుల గల నిర్మలానంద యోగా సెంటర్‌లో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడిన షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ శిబిరానికి ప్రముఖ యోగా గురువులు రిత్ దేవ్ జీ మహరాజ్ పాల్గొని డయాబెటిస్ సమస్యతో బాధపడే వారు యోగా ప్రాక్టీస్ చేయడం వల్ల శరీరం, మనస్సు ఎంతో బ్యాలెన్స్‌గా ఉంటుంది. దాంతో పాటుగా మీ జీవన విధానం ఎంతో బాగుంటుందని 49 ప్రత్యేక ఆసనాలు అభ్యసకులకు నేర్పించారు. రోజు వారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకుంటే గ్లైసెమిక్ కంట్రోల్ అవుతుందని, డయాబెటిస్ ద్వారా వచ్చేటు వంటి కాంప్లికేషన్స్‌ను కూడా తగ్గించుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యోగ గురువు సీహెచ్ హెంచలయ్య, లక్కాకుల ఆనంద్ పాల్గొన్నారు.

## జలదంకి ఎస్ఐ లతిపున్నిసాని కలసిన

# జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు భోగినేని కాశీ రావు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సయ్యద్ లతిపున్నిసాని జనసేన రాష్ట్ర కమిటీ మెంబర్ భోగినేని కాసిరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఆదివారం జలదంకి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లతీ పున్నిసాని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడటంతోపాటు నేరాలు నియంత్రణకు చేయాలని, జిల్లాలో జలదంకి మండలాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వింజమూరు జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, నాయకులు హేమంత్, నాయకులు రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముతో పూర్తిగా మునిగిపోయిన రోడ్డు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్‌లో తుమ్మల లేఔట్ నందు రోడ్డుపై జమ్ముతో పూర్తిగా నిండిపోయి ఉన్నది రోడ్డుపై నీరు పూర్తిగా ఒకే ప్రదేశంలో ఆగిపోవడం వలన జమ్ములో పాములు, పందులు తిరుగుతున్నాయి ఆ ప్రదేశంలో కూలిపోయిన వ్యర్థాల వలన విపరీతమైన దుర్వాసన వస్తుందని చుట్టుపక్కన ప్రజలు తెలియ జేశారు. దయచేసి కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది రోడ్డుపై వర్షపు నీరు, జమ్మును తొలగించి పందుల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉప్పుటూరు గ్రామంలో పల్లె పండగ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలతో నెల్లూరు రూరల్ మండల ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని ఉప్పుటూరు గ్రామపంచాయతీలో పల్లె పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని సీసీ డ్రైన్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు గ్రామ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ అల్లా బక్షు, మండల స్థాయి అధికారులు, ఉప్పుటూరు గ్రామ నాయకులు రాపూరు పెంచలయ్య, రాపూరు వెంకట కృష్ణయ్య, గ్రామ ఉపసర్పంచ్ వెంకటరత్నం, గుంజి రాదయ్య, రాపూరు మస్తానయ్య, మరియు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో వాణిశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1998-99 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో ఆదివారం సరస్వతీ దేవి అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించారు. నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాణిశ్రీ జిల్లా పరిషత్ స్కూల్లో చదివే విద్యార్థులకు మంచి విద్యా బోధనలో మంచి మార్కులతో విద్యార్థులు రాణించాలని పూర్వ విద్యార్థుల ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంఘాలపై తెలంగాణ ప్రభుత్వం పోలీసులు లాటిచార్జ్ చేయించడం దుర్మార్గం : మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం దగ్గర ఆందోళన నిర్వహిస్తున్న హిందూ సంఘాలపై పోలీసుల లాఠీచార్జిని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఖండించారు. ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తే వారిపై పోలీసులు దాడి చేయడం హిందూ మనోభావాలను దెబ్బతీయడమేనని రమేష్ పేర్కొన్నారు. హిందూ దేవతలను చెప్పుతో కొడుతున్న వీడియో వైరల్ అవుతుంది. మరోవైపు సెల్‌ఫోన్‌లో హిందూ దేవుళ్లను చూపిస్తూ ఆ దేవతలపై చెప్పుతో కొడుతున్న వీడియో వైరల్ అవుతుంది. హిందూ మత విశ్వాసాలను గౌరవించడం కోసం ఆ దుర్ఘటన చేసిన వారిని ఏ రాష్ట్రం వారైనా అరెస్టు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

# దోబీఘాట్‌లు లేక రజకుల ఇక్కట్లు




1. ఆత్మకూరు చెరువు వద్ద గతంలో నిర్మించిన దోబీఘాట్‌మోటర్ షెడ్ శిధిలమైన దృశ్యం



2. శిధిలమైన దోబీఘాట్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి సంబంధించి దోభీఘాట్‌లు లేనందున రజకులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ రెండేళ్ళు తప్ప గత ఐదారేళ్ళుగా వర్షాలు కురవక చెరువులో నీరు లేక వాగులు, వంకలు కూడా ఎండిపోవడంతో వారి అవస్తలు వర్ణనాతీతంగా ఉంటుండేవి. దూరంగా ఉన్న బగ్గేరు ఎంతో ప్రయాసతో వెళ్ళితో అక్కడ మడుగుల్లో కొద్దిపాటి నీరుండడంతో పట్టణంలోని రజకులంతా వెళ్ళి అక్కడ ఉతకడం ఇబ్బందిగా ఉండేది. కొందరైతే ఇళ్ళలోనే ఇబ్బంది పడుతూ దుస్తులు ఉతుక్కునేవారు. ఈదపా పుష్కలంగా వర్షాలు కురిసినా చెరువులో దుస్తులు ఉతుక్కోవడం అసౌకర్యంగా, కొంత ఆందోళనకరంగా ఉంటుందని, దోభీఘాట్లు ఉంటే తమ అవస్తలు తొలుగుతాయని పదేపదే అధికారులు, నాయకుల వద్ద మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందంటున్నారు. 16సంవత్సరాల క్రితం చెరువువద్ద ఒక దోభీఘాట్ నిర్మించగా కొంతకాలానికి శిధిలమైందని, షెడ్, ఘాట్‌ఫ్లాట్‌ఫారంలు శిధిలమయ్యాయని, మోటర్ ఏమైందో తెలియదని, తాము దుస్తులు ఉతికి ఆరబెట్టేందుకు గతంలో ప్రభుత్వం కేటయించిన స్థలంలో ఆర్‌అండ్‌బి అతిధిగృహం నిర్మించారని రజకులు చెబుతున్నారు. తాము దోబీఘాట్‌లు నిర్మించాలని కోరినపుడు సొసైటీల ద్వారా నిర్మించాల్సి ఉందని, ఆప్రకారం అందరూ సంఘాలుగా ఏర్పడాలని చెబుతుండేవారని, అలా చేసినా దోబీఘాట్‌లు మంజూరు కాలేదని, అనాదిగా తాము కోరుతూనే ఉన్నామన్నారు. ఆత్మకూరు పట్టణం విస్తరించడం, మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్‌గా మారడంతో తాము ఎక్కడబడితే అక్కడ ఉతికే పరిస్థితి లేదంటున్నారు. తాము దుస్తులు ఉతికేందుకు చెరువు సమీపంలో రెండు దోబీఘాట్‌లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రారంభమైన సీపీఎం 25వ జిల్లా మహాసభలు

### మరోసారి కత్తి శ్రీనివాసులకు నగర సారథ్య బాధ్యతలు

**నెల్లూరు/మూలపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ వీజీబీ కళ్యాణ మండపం కామ్రేడ్ కృష్ణయ్య నగర్ – కామ్రేడ్ పులి బల రామయ్య ప్రాంగణంలో సీపీఎం నెల్లూరు నగర 25వ మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మూలం రమేష్, సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు హాజరై అమరవీరుల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సీపీఎం నెల్లూరు నగర సీనియర్ నాయకులు కామ్రేడ్ పి.చంద్రారెడ్డి అమరవీరుల పతాకాన్ని ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభల్లో గత అనుభవాలను సమీక్షించుకొని, భవిష్యత్ నెల్లూరు నగర ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు రూపకల్పన చేయనున్నారు. మరోసారి సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శిగా



కత్తి శ్రీనివాసులు ఎంపిక లాంచనప్రాయంగానే తెలుస్తుంది. నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న మూలం రమేష్‌తోపాటు జిల్లా కమిటీలో ముఖ్యుల ఆశీస్సులు కత్తి శ్రీనివాసులు ఉండటంతో ఆయనను నగర కార్యదర్శిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయి.

# ఆనంను కలిసిన 29, 30 డివిజన్ వైసీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డిని వారి నివాసం నందు 29, 30వ డివిజన్ల వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29, 30వ డివిజన్‌లోని పలు సమస్యలను వివరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వారికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

## జివో 117 రద్దుచేయాలి : సోమవరపు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం 117 జీవో రద్దు చేయాలని జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కర్‌రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం నెల్లూరు డివిజన్ మీటింగ్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరం నందిని సుంకు జంగన్న ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా 117 జీఓను రద్దు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్వహణలో గ్రాంట్లు విషయంలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులు పదో తరగతి పరీక్షల విషయంలో తెలుగు మీడియంలో పరీక్ష నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రులు లేవనెత్తుతున్న విషయాలు, అపార్ ఐడి క్రియేషన్‌లో ఎదుర్కొంటున్న, ఆన్ గోయింగ్ అంశాలపై చర్చించారు. ఈ



కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎంవీ చలపతి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి చలపతి, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సనత్ కుమార్‌రెడ్డి, సాయి ప్రసాద్, దాదాపు 50 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మలుపులవద్ద ఆందోళనకరంగా చెట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సోమశిల మార్గంలో రహదారి మలుపుల వద్ద చెట్లు ఆందోళనకరంగా ఉన్నాయని వాహనకారులు వాపోతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు బాగా పెరిగి ఉన్నందున మలుపుల వద్ద ఎదురు వచ్చే వాహనాలు కన్పించకుండా అకస్మాత్తుగా వస్తుంటాయని, దాంతో ప్రమాదాలు జరుగుతుంటాయని వాహనకారులు, ప్రధానంగా ద్విచక్ర వాహనకారులు చెబుతున్నారు. ఇలాంటి సమస్యలను గురించి సంబంధిత అధికారులు పట్టించకునే పరిస్థితి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని వాహనకారులు ఆవేదనతో చెబుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగే చెట్లను తరచూ తొలగించాలని, మలుపుల వద్ద వెంటనే వాటి కొమ్మలు కొట్టి ప్రమాదకర పరిస్థితులను తప్పించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇలాంటి సమస్యలు కూడా ఎవరో ఒకరు చెప్పేంత వరకు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదా అని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

### ఆత్మకూరులో మెయిన్‌రోడ్డు

## దుస్థితి గమనిస్తారా ప్లీజ్..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మెయిన్‌రోడ్డు అక్కడక్కడా పెద్ద గుంటలు పడి అందరికీ తీవ్ర అసౌకర్యంగా ఉంది. పాలకులు, అధికారులు కాస్త పరిశీలిస్తారా అని పలువురు అడుగుతున్నారు. ఎల్‌ఆర్‌పల్లిలో మున్సిపల్ కార్యాలయం ఎదుట, సమీపంలో రోడ్డుకు పెద్ద గుంటలు పడి ఉన్నాయి. కార్యాలయం ఎదుట రామాలయం రహదారి అత్యంత అధ్వాన్నంగా ఉంది. ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట రోడ్డుకు పెద్ద గుంటలు పడి వాహనకారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. రోడ్డుమధ్యలో డివైడర్లు గతంలో ఏర్పాటుచేయగా అక్కడక్కడా సర్కిల్స్ వద్ద డివైడర్లమధ్య రోడ్డును నిర్మించకుండా వదిలేశారు. వాహనాలు ఆవలివైపుకు వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. పట్టణంలో ప్రధానరహదారి ఇంకా అక్కడక్కడా దెబ్బతిని ఉంది. పట్టణంలో కూడా రోడ్ల పరిస్థితి, దుస్థితి ఈవిధంగా ఉంటే పాలకులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. వాహనకారుల అవస్థలను ఇప్పటికైనా గమనిస్తారా, చర్యలు తీసుకునే పరిస్థితి ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి ఏవిధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## టీడీపీ నాయకున్ని పరామర్శించిన చేజర్ల



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పడుగుపాడు టీడీపీ నాయకులు గొట్టిగుండాల మహేష్ రెడ్డి, దుండగులు దాడిలో గాయపడి, నెల్లూరు లోని జికే హాస్పటల్ చికిత్స పొందుతుండగా, వారిని ఆదివారం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పరామర్శించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటురు విజయ్, మూమిడి మురళీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలంలోని బండ కిందపల్లె కంకర క్రషర్ వద్ద విద్యుత్ షాక్‌తో ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. కడప జిల్లా బద్వేల్ మండలం చెన్నంపల్లికు చెందిన పి.సురేష్ బండకిందపల్లె కంకర క్రషర్ వద్ద ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. టిప్పర్ లిఫ్ట్ ఎత్తగా పైన ఉన్న విద్యుత్ తీగెలు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పూర్తి స్థాయిలో వివరాలు సేకరిస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది

- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించండి
- పార్టీ సభ్యత్వంలో కోవూరును నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపండి
- నాయకుల మధ్య సమన్వయం దిశగా కృషి చేయండి
- తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహానేత ఎన్టీఆర్ 42 ఏళ్లకు ముందు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఎన్ని ఒడిదుడుకులు, అవరోధాలు ఎదురైనా ఈ నాటికి స్థిరంగా ఉందంటే చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం, కార్యకర్తల అంకితభావమే కారణమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి నాలుగు నెలల వ్యవధిలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీలో భాగస్వాముల్ని చేయాలని కోరారు. రానున్న పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో పార్టీని తిరుగులేని శక్తిగా మలిచేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్న విషయాన్ని ఆమె స్థానిక నాయకులకు వివరించారు. స్థానికంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం దిశగా కృషి చేయాలని పార్టీలోని సీనియర్లను కోరారు. ఏది ఏమైనా సభ్యత్వ నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేలా నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ సభ్యత్వానికి సంబంధించిన విధి విధానాలను వివరిస్తూ 100రూపాయలు చెల్లించి సాధారణ సభ్యత్వం తీసుకోవచ్చన్నారు. సాధారణ సభ్యత్వం రెండేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సభ్యత్వం ఉన్నవాళ్లు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. 1లక్ష రూపాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకుంటే పార్టీలో ఉన్నంత వరకు శాశ్వత సభ్యత్వం వర్తిస్తుందన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల భీమా అందుతుందని తక్షణ సాయంగా అంత్యక్రియల ఖర్చులకు 10 వేలు పార్టీ నుంచి అందుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మనం అందరం పనిచేసి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యత్వ నమోదు నెల్లూరు పార్లమెంట్ పరిశీలికులు కార్తీక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, బుచ్చి టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ, కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, విడవలూరు టీడీపీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు కోవూరు టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, రాష్ట్ర టీడీపీ బీసీ సాధికారిక అధ్యక్షులు పిఎల్ రావు, టిడిపి నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, కోదూరు కమలాకర్ రెడ్డి, మంగమూరు శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోడిపందెం స్థావరంపై దాడి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగులవారి చెరువుపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడిపందెం స్థావరం దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులు, రెండు కోళ్లు, రూ.3,300ల నగదు, పది మోటార్ బైకులను స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు సమాచారం అందిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో సీతారామపురం, మర్రిపాడు ఎస్ఐలు శివకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య.. అధికారులు స్పందించండి



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 2రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి జిజిహెచ్‌లోని ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లే దగ్గర కొంత భాగం రెండు రోజుల నుంచి కరెంటు సరఫరా ఉండక పోవడంతో ప్రజలు రోగులు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. అలాగే తాగు నీరు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

### దుర్గంను పర్యాటక కేంద్రంగా..

## అభివృద్ధి చేసేందుకు కృషి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ నాయకులతో కలిసి దుర్గాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు దుర్గం కొండల్లో పారే సెలయేళ్లు, దుమికే జలపాతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకొంటు న్నాయ ఉన్నారు. ఊటీని తలపిస్తున్న అందాలతోపాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు. అందులో భాగంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి వెళ్లి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతతో సాగుదాం.. సమస్యలు పరిష్కరించు కుందాం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అందరం సమైక్యతతో సాగుదామని, సమస్యలు పరిష్కరించుకుందామని, కోర్కెలు సాధించుకుందామని, హక్కులు పరిరక్షించుకుందామని ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజవర్గ ప్రథమ వార్షికోత్సవసభను స్థానిక త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతంసుబ్బారావు అధ్యక్షత వహించగా ఆత్మకూరు నియోజవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంపిడివో పసుపులేటి రమేష్ మోహన్‌బాబు పాల్గొని సందేశమిచ్చారు. మన కులస్తులమందరం ఐకమత్యంగా ఉంటూ ఇతర కులస్తుల గురించి మనం ప్రస్తావనించకోకుండా మనం ఎలా అభివృద్ధిలో పయనించాలి, మన సంఘాల యొక్క ఆర్థిక స్థితిగతులను బట్టి ఒకరికి ఒకరు చేయూతనందించుకుంటూ ముందుకు నడవాలని ఆకాంక్షించారు. మరో అతిథి సీనియర్ జర్నలిస్ట్ సోమా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల నుంచి అనేక సంఘాల్లో నిర్ణయాత్మకంగా పనిచేశానని అయితే ఈరోజు ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వేదిక ఆశయం చాలా గొప్పదని ఇది మన బలిజ సంఘీయులకు మంచి శుభపరిణామమని తెలిపారు. అలాగే భవిష్యత్తులో తన వంతు సంపూర్ణ మద్దతు ఏపీ కాత్వకి అందిస్తానని తెలియజేశారు. ఆప్కాట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు నూతన కమిటీకి కత్వ ఆశయాలను లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతినిధులు దోర్నాల రామ్మోహన్, విష్ణు మోహన్, పార్లపల్లి నాగేశ్వరి, తదితరులు మాట్లాడుతూ.. మనం ఉపాధ్యాయులుగా అనేక సంఘాల్లో ఉన్నప్పటికీ మన అందరి యొక్క జెండా అజెండా మన యొక్క ఐక్యమత్యం మన వెల్ఫేర్ గురించి ఈ వేదిక ఏర్పాటు చేశారని ఫౌండర్స్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంచుల వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా తోట చిన్న వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడుగా కొలగాని పెంచలయ్య, సహ అధ్యక్షుడుగా నలిశెట్టి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కొండమూరి శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా ఊచా చలపతి, సహ కార్యదర్శిగా మలిశెట్టి వెంకటేశ్వరరావు, మహిళాకార్యదర్శిగా ముద్దం అంజనీదేవి, జిల్లా ప్రతినిధులుగా పార్లపల్లి నాగేశ్వరి, తంబా అంకయ్య, పాపిశెట్టి నరసింహులులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులందరినీ సన్మానించి అభినందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణరావు, కొలగాని నాగరాజు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పార్లపల్లి సుధాకర రావు, పార్లపల్లి నాగేశ్వరి, అతిధులు పి.రమేష్ మోహన్ బాబు, సోమా వెంకటసుబ్బయ్య, కత్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు తదితరులను శాలువాలు, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి,కళ్యాణ మండపం ఫ్రీగా ఏర్పాటు చేసిన నలశెట్టి శ్రీనివాసులుకు, మెమొంటోలు అందించినటువంటి ఎంఈవో తోట శ్రీనివాసులు, మరియు పార్లపల్లి సుధాకర్‌లకు హృదయపూర్వక అభినందనలు, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కట్ మా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ



చౌడేపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ సుదర్శిం చుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించు కోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడు పులతో క్యూలైన్లను మహిళలు నిండినది. ఆదివారం సెలవు రోజు కావడం తో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పెదబోగము చిన్న బోగం సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ తన సిబ్బందితో అమ్మవారిని దర్శించుకొని, కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, రాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.







# గ్రామాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**గుడిపాల, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదివారం గుడిపాల మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి చేయడానికి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అన్ని పంచాయతీలలో నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. గుడిపాల మండలంలో మంజూరైన సుమారు 6 కోట్ల రూపాయలు విలువ70 లక్షలు విలువ చేసే పనులకు గాను శంకుస్థాపన చేశారు. నారగల్లు కొత్తకోటలో సిమెంటు రోడ్డు నిర్మాణం, 197 రామాపురంలో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, నంగమంగళం వెలురాం బట్టి గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణం, పానాటూరు వద్ద బిటి రోడ్డు నిర్మాణానికి, 189 కొత్తపల్లిలోని కిలారి పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి, రామాభద్రాపురంలో సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణం, బసవాపల్లిలోని గుర్రాలమిట్టలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లాంఛనంగా శంకుస్థాపన చేశామన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు. 26వ తేదీ నుండి నిర్వహించే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని 5 లక్షల వరకూ ప్రమాద భీమా ప్రయోజనాలును మరియు మట్టి ఖర్చులకి తక్షణ సాయంగా 10వేల రూపాయలను పొందవచ్చని ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న పార్టీ దేశంలో ఎక్కడా లేదు అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి మండల అద్యక్షులు సుబ్రమణ్యం నాయుడు , టిడిపి సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు, మాజీ జడ్పీటీసీ సుమతీ మురళీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రూప్ కుమార్, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం రద్దు : చిత్తూరు ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** నేడు జరగవలసిన ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల మంగళవారం అనగా ఈ నెల 22వ తేదీ కి అనగా మంగళవారం కు మార్చడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయడానికి మంగళవారం ఉదయం 10:30 గంటలకు చిత్తూరు ఓల్డ్ డిపిఓ కు రావాలని చిత్తూరు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.



## నేను రేటింగ్‌ల కోసం పని చేయను

# ప్రజల గుండెల్లో నిలవడానికి పనిచేస్తా

## - ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లిమిట్ట గుండాల మిట్టలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా వేసిన సి సి రోడ్డును జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ం థామస్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఎన్నో ప్రాంతాలు ఉన్నాయని అనేక గ్రామాల్లో రహదారి సదుపా యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , అభివృద్ధి చేయ డానికి తెలుగుదేశం ప్రభుత్వం ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని మొ దట విడతగా నిర్వహిస్తోందని, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 120 రోజుల్లోనే ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నా రు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల ఊబి లోకి నెట్టిందని అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి తదుపరి కార్యాచరణలో నియోజకవర్గ ప్రజలకు మేలు జరిగేలా చేస్తా నని తెలిపారు నిరుద్యోగ నిర్మూలన కోసం నియోజకవర్గంలో నూతనంగా పరిశ్రమను తీసుకొని వచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు ఇప్పటికే అయిదారు కంపెనీలు తో సమావేశమై ఏఏ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉంటుందో స్థలా లు సేకరణకై ఎమ్మార్వోలకు తెలియజేసి ఉన్నామని తెలిపారు పత్రిక ఛానల్ కూడా కొంత నిజాయితీగా రాస్తే బాగుంటుందని నేను ఎప్పు డు పత్రికల్లో వచ్చే రేటింగ్ కోసం పనిచేయడం లేదని ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలవడానికి పనిచేస్తున్నానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే ఒక్కొ క్కటిగా పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్నా యుగం ధర్, మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు జిల్లా నాయ కులు గుండయ్య కుప్పయ్య కాంట్రాక్టర్లు గిరినాయుడు గురునాథం స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య ఎమ్మార్వో లోకనాథం పిళ్లై ఎంపీడీవో మోహన్‌మురళి నాయకులు సతీష్, జీవన్‌కుమార్, నాగరాజు కుమా ర్, కేఎం రవి అధికారులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.






# ఉచిత ఇసుక ను సద్వినియోగం చేసుకోండి....

## - ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఉచితంగా ఇసుక తీసు కోవచ్చునన్ని, ఎలాంటి రుసుం కట్టొద్దని ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలం మొలగనూరు గ్రామంలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్‌లో ఉచిత ఇసుక హామీ మేరకు ప్రతి ఒక్కరు ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళు వచ్చునని, ఎలక్షన్లో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేశారన్నారు. అదేవిధంగా మద్యం ఎమ్మార్పీ రేట్లుకే అమ్మాలని మద్యం షాపు వారికి తెలియజేశారు, మండలంలోని గొర్రెలు షెడ్యూలు మంజూరయ్యాని వచ్చినవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఇసుకను తీసుకునే వెళ్లేవారు వాహనాలను పోలీసులు ఆపరాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎలక్షన్‌లో చెప్పిన విధంగా చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, బత్తెన ప్రమీల, రమణారెడ్డి, తీపలపూడి రమణయ్య, ఏం బేటి పోలయ్య, తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, కాంచన్, గోపి నాయుడు, కోట వాకాడు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముసురు ముంచేసింది!

- భారీ స్థాయిలో విజృంభించిన తెగుళ్లు..
- టమోటా రైతులకు శాపంగా మారిన వర్షం..
- తీవ్రంగా నష్టపోయిన రైతాంగం...
- సకాలంలో అందుబాటులో లేని ఉద్యాన శాఖ అధికారి...

తుఫాను ప్రభావం వర్షాలు కురిశాయి...వాతావరణం తడి బారింది.... ముసురు ముంచేసింది...తెగుళ్ల విజృంభిం చాయి... టమోటా రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి.. పంట పూర్తిగా నష్టపోయింది... రైతుకు కష్టాన్ని మిగిల్చింది... నివారణ చర్యలు పట్టని ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం...టమోటా రైతు నిలువునా మునిగి పోయారు.

వి.కోట మండలంలో తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలు టమోటా రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రస్తుతం టమోటా ధరలు ఆశా జనకంగా ఉన్నాయి.16 కిలోల బాక్స్ ధర 800 నుండి 1000 రూపాయలు పలుకుతున్నాయి. టమోటా తోటలు వివిధ దశలలో ఉన్నాయి. తుఫాను ప్రభావంతో వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి,పగలు తేడా లేకుండా వర్షాలు కురవడంతో వాతావరణంలో తేమశాతం పెరిగింది.



ఇది తెగుళ్ల ఆవాసానికి అనుకూలమైనది. దీంతో తెగుళ్ల విజృంభించాయి. ఆకులు నల్ల బారిపోయాయి. పూర్తిగా మాడిపోతున్నాయి. నేల రాలిపోయి ఈనెలు మాత్రమే మిగిలి ఉన్నాయి.కిరణజన్య సంయోగ క్రియకు ఆటంకంగా మారడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కోత దశలో తోట వర్షం ముందు ఆరోగ్యకరంగా ఉండి..వర్షం అనంతరం నాలుగు రోజులకే భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.ఆకులు కుళ్లిపోయి రాలిపోతున్నాయి. కాయలు మాత్రమే దర్శనమిస్తున్నాయి.నాణ్యత లోపించి పగుళ్లు ఏర్పడుతున్నాయి.చెట్టు నుండి రాలిపోతున్నాయి.ఏమి చేయాలో తెలియక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఒక పక్క వర్షం కురిసింది అన్న సంతోషం మరోపక్క పంట పాడైపోయిందన్న క్షోభ రైతులను వెంటాడుతోంది. ఎకరం టమోటా సాగుకు సుమారు రూ. 1లక్షకు పైగా ఖర్చు అవుతుంది. పక్షం రోజులు ముందు వర్షం లేకపోవడంతో పొడి వాతావరణం,వడగల్పులు వీయడంతో ఓ రకమైన తెగుళ్ల రైతులను ముప్పతిప్పలు పెట్టాయి. పురుగు మందులు ఘాటెక్కించిన ఫలితం లేకపోయింది.వేల రూపాయలు సనరక్షణకు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.వర్షాలు కురిసిన అనంతరం మరో రకం తెగుళ్ల రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. మార్కెట్లో ధరలు ఆశజనకంగా ఉన్న తరుణంలో వర్షం టమోటా రైతులు తీవ్రంగా ముంచేసిందని వారు వాపోతున్నారు.పెట్టుబడులు తీరి అప్పుల నుంచి గట్టెక్క లన్న టమోటా రైతు ఆశలను వర్షం ముంచేసింది. టమోటా రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. ముందస్తుగా సకాలంలో రైతులను అప్రమత్తం చేసి తెగుళ్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉసెత్తని ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం టమోటా రైతుకు శాపంగా మారింది.తుఫాను మూలంగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో టమోటా తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

- వి.కోట, మేజర్‌న్యూస్



## సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్ న్యూస్:** 26వ తేదీ నుండి నిర్వహించే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసే విజయవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. ఆదివారం పల్లె పండుగలో భాగంగా ఆయన టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి



ఒక్కరూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని 5 లక్షల వరకూ ప్రమాద భీమా ప్రయోజనాలను , మట్టి ఖర్చులకి తక్షణ సాయంగా క్రింద 10వేల రూపాయలను పొందవచ్చన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న పార్టీ దేశంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియా సమావేశంలో తెలిపారు.

## త్వరలో బలిజ భవన్ నిర్మాణం పూర్తి చేస్తాం

**- బలిజ హక్కు సంరక్షణ సమితి వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే మన్నూరు వెంకటరమణ బలిజల కోసం అప్పటి ప్రభుత్వం నుంచి కేటాయించిన స్థలంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో త్వరలో బలిజ భవన్ నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆంధ్ర రాష్ట్ర బలిజ హక్కు సంరక్షణ సమితి సభ్యులు అడ్వకేట్ శరణకుమార్, యెండమూరి నాగేంద్ర బాబు తెలిపారు. డియర్ మహల్ రోడ్ లోని రాష్ట్ర బలిజ సంరక్షణ సమితి కార్యాలయంలో ఆదివారం బలిజ సమైక్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ అభ్యున్నతకై అందరం కలిసి కలిసికట్టుగా భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. భవనం నిర్మాణానికి అందరం కలిసి కార్యచరణ రూపొందించుకొని ముందుకెళ్తామన్నారు. బలిజ హక్కును ఏ విధంగా సంరక్షించుకోవాలో రానున్న సంవత్సర కాలంలో ఆ విధమైన కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు వెళ్తామన్నారు. బాలిజ భవన్ శంకుస్థాపనకు రాష్ట్రంలోని బలిజ ప్రముఖులను ఆహ్వానిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ హక్కు సంరక్షణ సమితి నాయకులు వి చంద్రమౌళి ఎం హరి రాయల్ పి ఉమాపతి ఎన్. హెచ్. తేజ రాయల్ పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**- కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక


**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని తిరుపతి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డును జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచి ఇవ్వాలని ఆయన తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం-ఎమ్మెల్యే థామస్

**- అందరి సహకారంతో అభివృద్ధి పనులు**

**- అన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్లు**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం అని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఉద్ఘాటించారు. మండలంలోని తెల్ల గుండ్లపల్లి హెచ్ డబ్ల్యు,ఆదిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా అవసరాలను గుర్తించి నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని గ్రహించి రోడ్లను అభివృద్ధి పరచడానికి సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో కనీస అవసరాలను సైతం తీర్చలేని స్థితిలో ఉండేదని, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టగానే గ్రామాలకు రోడ్ల నిర్మాణాలపై దృష్టి సారించి నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరి సహకారంతో అభివృద్ధి పరచడానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. దీనికి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో తలెత్తే సమస్యలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న తమ ధ్యేయానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, ఎంపీడీవో అమర్నాథ్, ఈఓ పిఆర్‌డి పురుషోత్తం, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, బిజెపి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పాముల శేషాద్రి కుమార్, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# నానా అవస్థలతో నల్లపురెడ్డిపల్లి రోడ్డు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆరోడ్డు కేవలం 2కిలోమీటర్లలోపే.. నిత్యం మూడు గ్రామాల ప్రజల రాకపోకలు.. ఆత్మకూరుకు కూతవేటు దూరంలోని గ్రామరహదారి.. అవస్థలమయం.. ఆందోళనకరం.. ఇదే ఆత్మకూరు మండలంలోని నట్టపురెడ్డిపల్లి గ్రామరహదారి. ఆత్మకూరు-బట్టేపాడు రోడ్డు నుండి నల్లపురెడ్డిపల్లికి వెళ్ళే రోడ్డు ఇరువైపులా పచ్చనిపైర్లతో పొలాలు కాగా మధ్యలో అడుగడుగునా ఏర్పడిన గుంటలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వాహనాలు ఆరెండు కిలోమీటర్లు వెళ్ళాలంటే అర్ధగంటకుపైగా పడుతుందని వాపోతున్నారు. ద్విచక్రవాహనకారులైతే నానా అవస్థలు పడతుండడంతోపాటు రాత్రివేళల్లో ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. గత రెండురోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు ఆగుంటల్లో

## ప్రమాదాల భయం.. ఆందోళనకరం..

నీరుచేరి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అడుగడుగునా ఏర్పడిన ఈగుంటలను చూస్తుండే పాలకులు కానీ, అధికారులు కానీ కనీస మరమ్మత్తులు చేయించే యోచనే చేయడంలేదని ఆయా గ్రామాల ప్రజలు నిష్టూరం వ్యక్తం చేస్తున్నారు. ఆరోడ్డును పరిశీలిస్తున్న విలేకరులతో పలువురు మాట్లాడుతూ.. తమ రోడ్డు దుస్థితి గురించి అనాదిగా ఎవరూ పట్టించుకోవడంలేదని తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మండల, గ్రామస్థాయి పాలకులు స్పందించాలని, మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# సౌత్ మోపూరు గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సౌత్ మోపూరు గ్రామంలో 20లక్షల రూపాయల నిధులతో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో వారం రోజులపాటు పల్లె పండగ కార్యక్రమం ఉంటుంది. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 18 గ్రామాల్లో 2కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు. నెల్లూరు రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజక వర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయటమే మా జెండా - అజెండా అని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, బీజేపీ నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పముజుల సురేష్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లా భక్షు, సర్పంచ్ తీరివీదుల పోలయ్య, టీడీపీ నాయకులు రాపూరు చంద్రశేఖర్, అన్నం సుధాకర్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకుల పేటలో తాగునీటి సరఫరా..





**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** గత వారం రోజులుగా నెల్లూరు నగర వ్యాప్తంగా తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు వైసీపీ ముందు కొచ్చింది. నెల్లూరు 52వ డివిజన్ రంగనాయకుల పేటలో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సూచనల మేరకు.. వైసీపీ నేత మాభాష ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్ల ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా కార్యక్రమం చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న నీటిని పట్టుకొంటూ.. ప్రజలు తాగు నీటి కొరతను అధిగమిస్తున్నారు. వైసీపీ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మహబూబ్ బాషా, వైసీపీ నాయకులు జలీల్, హరున్, సల్మా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49

## గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చౌక చర్ల గ్రామంలోని గిరిజనులకు స్థానిక టిడిపి నాయకులు ఆదివారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ.. ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు గ్రామంలోని గిరిజన కాలనీ ప్రాంతం ముంపు గురైందన్నారు. ఈ విషయాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గిరిజనులకు బియ్యం నిత్యవసర సరుకులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సురేష్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. తేది 21.10.2024 సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## 11.5 అడుగులకు చేరిన నీటిమట్టం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయంలో 11.5 అడుగులకు నీటిమట్టం చేరినట్లు జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళి ఆదివారం తెలిపారు. కురిసిన వర్గాలకు ఎగువ ప్రాంతాల నుంచి 220 క్యూసెక్కుల వరద ప్రవహం వస్తుందన్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 35 అడుగులు కాగా ప్రస్తుతం 11.5 అడుగులకు చేరిందన్నారు.